# “నేను నిన్ను ప్రేమిస్తున్నాను” అని నీవు దేవునికి ఎలా చెప్పగలవు? (12:1–8)

“నేను నిన్ను ప్రేమిస్తున్నా”నని ఒకరికి నీవు ఎలా చెప్పగలవు? ఇతరుల పట్ల మనకున్న ప్రేమను చెప్పుకొనడానికి కొన్ని సార్లు తంటాలు పడతాం. నా అయిదేండ్ల ప్రాయంలో కేటీ అనే అమ్మాయి సండే స్కూల్ క్లాస్ మేట్‌గా ఉండేది. ఆమె అంటే నాకు చాలా ప్రేమ. ఒక రాత్రి సంఘ కూడికనుండి యింటికి వెళ్లుతున్న మార్గంలో, ముందు సీటుకానుకొని “నీవు ప్రేమించితే ఏమి చేస్తావు?” అని నేను మా తండ్రిని అడిగాను. ఆయన జవాబు చాలా సింపుల్‌గా ఉంది, పసివాడికి అర్థమయ్యేలా ఉంది. “కుమారుడా, ఆ పిల్లకు నీవు ఒక రింగు కొని యిస్తే బాగుంటుందనుకుంటాను” అని ఆయన బదులిచ్చాడు. తరువాత ఆ వారంలో మా తల్లిదండ్రులు నన్ను షాపుకు తోడ్కొనిపోయారు. డాడీ చెప్పినట్లు చేశాం: నేను కేటీకి ఒక ఆట ఉంగరం కొని, నేను ఆమెను తరువాత కలిసికొన్నప్పుడు దానిని ఆమెకు యిచ్చాను.

“నేను నిన్ను ప్రేమిస్తున్నానని” ఒకరికి నీవు ఎలా చెప్పగలవు? ఒకనాడు బుధవారం సాయంత్రపు బైబిలు తరగతిలో, ప్రేమ ఎలా వ్యక్తపరచబడుతుందని కాలేజీ విద్యార్థులను అడిగాను. ఒక వారానికి ముందుగానే వివాహం నిమిత్తం ఒక జంట ప్రధానం చేసికొనడం జరిగింది. ఏ విధంగా అతడు “ప్రశ్నను లేవనెత్తాడో” వారిరువురు తమ కథను చెప్పారు. ఆ అమ్మాయి పెద్ద ఆడ పిల్లల గుంపులో ఉండగా, అతడు మంచి సూటులో వచ్చి, వారందరి ఎదుట అతడు ఆమె చెయ్యి పట్టుకొని ఆమె ఎదుట మోకరించి తన్ను పెండ్లి చేసికోమని అడిగాడట! (దానికి ఆమె “అవును” అన్నదనుకో!)

అనేకమంది కాలేజీ విద్యార్థులు తమ ప్రేమను తెలుపుకొనడానికి ప్రత్యేకమైన కార్డులు ఉత్తరాలు పంపుకుంటారు. ఒక ఆడ పిల్ల తన తండ్రి భార్యకు ప్రత్యేకంగా ఆమె కష్టపడుతున్న వారంలో ప్రీతిని కలిగించే విధంగా వర్తించడం స్మరించింది. అతడు ఏమీ మాట్లాడకుండా ఇల్లంతా శుభ్రం చేసేవాడు, ఆ విధంగా తన భార్యకున్న అలసట భారాన్ని పంచుకునేవాడు. ఇంకొక విద్యార్థి వాళ్ల అమ్మ కుమార్తెకు మధ్యాహ్నం టిఫిన్ డబ్బాలో ఉంచే అరటిపళ్లమీద రాసే ప్రేమ వాక్యాలను స్మరించాడు. ఒక యువకుడు వాళ్ల అమ్మమ్మ అతణ్ణి వేసవి యాత్రకు పంపడానికి, చేతి పనులను చేసి ఎలా అమ్మిందో చెప్పాడు. ఇంకొక అమ్మాయి, ఒకసారి వాళ్ళ నాన్న తనకు బహుమతిగా వచ్చిన తుపాకిని

తన కూతురుకు సెమిస్టర్ పుస్తకాలు కొనడానికి ఎలా అమ్మాడో చెప్పింది.

"నేను నిన్ను ప్రేమిస్తున్నానని" చెప్పడానికి అనేక మార్గాలున్నాయి. అయితే దేవునికి, "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" చెప్పడం ఎలాగు? ఇది బహు ప్రాముఖ్యమైన ప్రశ్న. ఇది మన లేఖన భాగం, 12:1–8లో మరియచే జవాబు చెప్పబడినట్టు నేను నమ్ముతున్నా.

## మరియ యొక్క బహుమానం

మన కథలోని సంఘటనలు యూదుల పస్కా పండుగకు ఆరు దినాలు ముందుగా ఆరంభమయ్యాయి. ఈలాగున, ప్రభువు యొక్క భూ నివాస కాలపు ఆఖరి వారంలో యివి సంభవించాయి. యేసు చివరిగా గలిలయను విడిచి, యెరూషలేము దక్షిణ ప్రాంతానికి తరలి వచ్చినట్టు నాలుగు సువార్త రచనలు సూచిస్తున్నాయి. ఈ సమయానికి ఆయన యెరికోను దాటాడు, దాటక ముందు ఆయన జక్కయ్యను కలిసికొన్నాడు (లూకా 19:1–10). ఇది భయంకరమైన ప్రయాణమన్న సంగతి ప్రతివానికి తెలుసు (11:8), మరియు మృతి పొందడానికి యెరూషలేముకు వెళ్లుతున్నట్టు యేసుకు తెలుసు.

యేసు బేతనియకు వచ్చాడు. అది లాజరు, మరియ, మార్తల గ్రామం. ఈ సమయంలో తన గౌరవార్థం చేయబడిన భోజన విందుకు యేసు హాజరయ్యాడు.[1] వచ్చిన అతిథులలో లాజరు ఉన్నట్టు మనం విన్నాం. విందుకు వచ్చిన అతిథుల జాబితాను ఊహించు. "మృతులలోనుండి లేచిన లాజరు," "కుష్ఠరోగియైన సీమోను," ఒకవేళ "గుడ్డివాడైయుండిన యాకోబు," "కుంటివాడైన యెహోషువ" కూడా ఉండియుండవచ్చు. భోజన పంక్తిలో కూర్చుండినవారిలో ప్రతి ఒక్కరు ప్రభువువలన తాను మేలుపొందిన ఏదో ఒక కథ గలవారే. కష్టపడి పనిచేసే మార్త అను లాజరు యొక్క సోదరి అతిథులకు పరిచర్య చేస్తుంది.

భోజనం సందర్భంలో మరియ కూడా ప్రభువును చూడ వచ్చింది. లాజరు యొక్క యిద్దరు అక్క చెల్లెండ్రలో ఈమె ఎక్కువ ఉద్వేగము గలదైయున్నట్టు ముందుగా చదివాం. తన సహోదరుడు మృతిచెందిన సందర్భంగా ప్రభువు బేతనియకు వచ్చినప్పుడు ఈమె ఆయన పాదముల వద్ద పడి ఏడ్చిన సంగతియు గమనించాం. ఆమెకు ప్రభువైన యేసు అంటే ఒక మంచి స్నేహితుడు, గొప్ప బోధకుడు, అద్భుతంగా స్వస్థపరచగలవాడు – ఆమె యొక్క ఘోరమైన బాధను మహా గొప్ప ఆనందంగా మార్చినవాడు ఆయనపట్ల తనకున్న మనోభావాలు ఆ సాయంకాలము మాటల్లో పెట్టలేనంతగా ఉండిపోయాయి. ఆయన ఎంతో గొప్పవాడు, ఎంతో పవిత్రుడు, ఎంతో సన్నిహితుడు ఆయన యెరూష లేముకు వెళ్లి మరణించబోతున్నాడు! తన హృదయంలో ఉన్న ఈ ఆలోచనలన్నిటితో, మరియ రక్షకుని పాదాలకు అత్తరు పూసింది.

ఈ సంఘటనను యోహాను యిలా దాఖలు చేశాడు: "అప్పుడు మరియ మిక్కిలి విలువగల అచ్చ జటామాంసి అత్తరు ఒక సేరున్నర యెత్తు తీసికొని, యేసు పాదములకు పూసి తన తల వెంట్రుకలతో ఆయన పాదములు తుడిచెను; ఇల్లు ఆ అత్తరు వాసనతో నిండెను" (12:3). నార్డ్ లేక స్పికెనార్డ్ అనే వెలగల అత్తరు ఇండియానుండి దిగుమతి

చేయబడుతుంది. అలబాస్టర్ జార్‌లో అది మూయబడియుంటుంది. దాన్ని తెరవాలంటే ఆ జార్ యొక్క మూతి పగలగొట్టాలి, అందువలన అందులో ఉన్నదంతా ఉపయోగింపబడ వలసియుంటుంది. ఆ జార్‌లో సేరున్నర యెత్తు ఉన్నట్టు యోహాను తెలిపాడు – అంతయు మరియ యేసు పాదముల మీద పోసింది. అతిథులుగా వచ్చిన పలువురి తలలమీద ఆ ప్రత్యేకమైన సందర్భంలో పూయబడడానికి సరిపోయేదే. దానికి బదులు, మరియ ప్రభువు పాదాల మీద పోసి తన తల వెంద్రుకలతో తుడిచింది. యేసుతో, "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్పడానికి ఆతురతపడే ఎవరైనా ఆయనకు యివ్వదగిన రమ్యమైన బహుమానం అది.

మరియ బహుమానంలో ఉన్న పలు విధములైన లక్షణాలు దాన్ని ప్రత్యేకమైన దానిగా చేసింది. మొదటిగా, అది చాల ఖరీదైనది. అది ఒక సాధారణమైన కూలివాని సంవత్సర ఆదాయమంతటి వెలగలది. దాన్ని గుర్తించిన యూదా అత్తరును వెలకు అమ్మి పేదలకు యియ్యవచ్చునన్న అభ్యంతరాన్ని తెలిపాడు (12:4, 5). చేసిన పనులకు డబ్బుకు సంబంధించిన మొత్తాలు ఒక కాలంనుండి మరియొక కాలానికి, ఒక నాగరికత నుండి మరియొక నాగరికతకు మార్చి చెప్పడం కష్టం గనుక, కూలివాని సంవత్సరపు ఆదాయం అంటే సరిపోతుంది! ఈలాటి మిక్కిలి ఉదారమైన బహుమతి యివ్వడం ప్రేమలేని యూదాకు అర్థ రహితం అనిపించింది.

రెండవదిగా, మరియ యొక్క బహుమతి తన్ను గూర్చి తాను ఆలోచించు కొనకుండ యివ్వబడిందే. కొన్ని సార్లు, మనం బహుమతులు యిస్తాం, అప్పుడు మనలను గూర్చి మనమే ఆలోచించుకుంటామే గాని ఆ బహుమానాలు పొందేవారిని గూర్చి ఆలోచింపము. "ఇది సరిపోతుందా?"; "వారు దీన్ని యిష్టపడతారా?"; "వారు నన్ను గూర్చి ఏమని ఆలోచిస్తారు?" ఏదియెలాగున్నా, మరియకు సంబంధించినంతమట్టుకు, ఈ ప్రశ్నలేవీ తన మనస్సునకు వచ్చినట్టు లేదు. ఆమెకు పట్టింది అంతా ప్రభువైన యేసే, తన "బోధకునికి" ఎలా తన గొప్ప ప్రేమను కనుపరచాలి అనేది మాత్రమే. తన వెంద్రుకలను క్రిందికి దించడంలో తన్ను గూర్చి ఎంత తక్కువగా యోచిస్తుందో తెలియవస్తుంది. ఆ కాలపు యూదా స్త్రీలు ఆలాటి కార్యాలు చేసేవారు కారు. "ఎవరు లక్ష్యపెడతారు? కావలసిందంతా యేసే" అన్నట్టు ప్రదర్శించింది.

మూడవదిగా, మరియ యొక్క బహుమతి వినయముతో చుట్టబడింది. ఆమె నూనె పూసింది ప్రభువు యొక్క తలకు కాదు, ఆయన పాదాలకు. ఆయన పాదాలు తుడవడానికి ఆమె ఉపయోగించింది తువ్వాలు కాదు, తన తల వెంద్రుకలను. గర్వమనేది మరియ సమస్య కానేకాదు. ఆమెకు పట్టిందంతా తన ప్రేమను వ్యక్తపరచడమే.

చివరిగా, మరియ యొక్క బహుమానం వాస్తవంగా ఆమె హృదయమే, సేరున్నర యెత్తు అత్తరు కాదు. కొన్నిసార్లు మనం పువ్వులు, ఉంగరాలు, బట్టలు, లేక మనం ప్రేమించిన వారికి డబ్బు యిస్తూ ఉంటాం. ప్రతి సందర్భంలోను, మనం యిచ్చే వస్తువు యిచ్చే బహుమతికంటె ఎక్కువైనదాన్ని సూచిస్తుంది; మనం వ్యక్తపరచే ప్రేమకు గురుతుగా నిలుస్తుంది. మరియ యొక్క అత్తరు యిలా ఉద్దేశింపబడిందే. నజరేతువాడైన తన ప్రత్యేకమైన స్నేహితుని పట్ల తనకుగల ప్రేమను అత్తరు యొక్క సువాసన రూపంగా

మరియు ప్రభువుకును, ప్రతి ఒక్కరికిని తెలిపింది.

## మన బహుమానం

మరియు బహుమానం నేడు మనం ఎలా యివ్వగలం? దేవునితో "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" ఎలా చెప్పగలం? అలాటి బాంధవ్యానికి ఏ బహుమానం తగినదై ఉంటుంది? ఆశ్చర్యకరమైన బహుమానాల భావనలతో లేఖనాలు నింపబడియున్నాయి!

మొదటిగా, మన హృదయాలను ఆయనకు సమర్పింపవచ్చు. ప్రభువైన యేసు ప్రకారం – "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన **ప్రభువు**ను ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ" (మత్తయి 22:37). బైబిలు ఉపదేశకుడైన రాబర్ట్ సన్ మెక్విల్‌కెన్ యొక్క నిజ జీవిత అనుభవం దేవునికి హృదయం అర్పించడమంటే ఏమో సూచిస్తుంది. ఆయన భార్య రోగియై బాధపడుతుంది. మెక్విల్‌కెన్ యిలా వ్రాశాడు:

> నేను అనుదినము ఆఫీసుకు వెళ్లేలా సెమినరీ బోర్డు ఒక తోడు మనిషిని మా యింటిలో ఏర్పాటు చేసింది. ఆ రెండు సంవత్సరాల కాలంలో మూరియల్‌ను యింట ఉంచడం కష్టంగా ఉంది. నేను బయలుదేరిన తోడనే, ఆమె నా వెంట బయలుదేరేది. నాతో ఆమె తృప్తిగా ఉండేది, నేను లేకుంటే కష్టపడేది, కొన్ని సార్లు భయకంపితురాలయ్యేది. స్కూలుకు వెళ్లిరావాలంటే ఒక మైలు ప్రయాణం. ఆమె రోజులో 10 సార్లు వెళ్లి వచ్చేది.
>
> కొన్ని సార్లు రాత్రిలో, తన బట్టలు విప్పడంలో సహాయపడినప్పుడు, రక్తమయమైన పాదాలు కన్పించేయి. మా కుటుంబ వైద్యునికి నేను చెప్పినప్పుడు, అతడు ఉక్కిరి బిక్కిరి అయ్యి "అలాటి ప్రేమ" అని అతడనేవాడు. అప్పుడు కొంతసేపు తరువాత... "నేను దేవుణ్ణి అంతగా ప్రేమించితే బాగుండు" ఆయన ప్రక్కనే అన్ని వేళల ఉండాలనే గాఢమైన వాంఛతో.[2]

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని దేవునికి తెలపడమే సహజమైన మార్గం. వ్యక్తిగతమైన ప్రార్థనలోను, ఆరాధనలోను మనం ఈ పని చేస్తాం. కీర్తనలు దేవునికి ఈ విషయాన్నెలా చెప్పాలో మనకు బోధిస్తాయి: "రాజవైన నా దేవా, నిన్ను ఘనపరచెదను. నీ నామమును నిత్యము సన్నుతించెదను. అనుదినము నేను నిన్ను స్తుతించెదను నిత్యము నీ నామమును స్తుతించెదను" (కీర్తన. 145:1, 2).

అమెరికా ఇరాక్‌పై యుద్ధం చేసినప్పుడు, స్కాట్ స్ప్రెయిచర్ అనే ఒక వైమానికుడైన యువకుడు తన భార్యను యిద్దరు పిల్లలను విడిచి యుద్ధంలో చనిపోయాడు. అతడు చనిపోయిన కొన్ని వారాలకు, అతనికి కలిగినదంతా తన భార్యకు పంపబడింది. వాటిలో ఒకటి – అతను మరణించక ముందు రోజు వ్రాసిన ఉత్తరం ఉంది, అయితే దాన్ని పోష్టు చేసే సమయం అతనికి లేకపోయింది. అందులో తన పిల్లలకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా వ్రాసిన విషయాలున్నాయి, మరియు తన భార్యకు ముగింపులో ఈ సంగతులు తెలిపాడు: "నీవు నా జీవితానికి కేంద్ర భాగమైయున్నావు. నేను నీతో సంపూర్ణ సంతుష్టితో జీవించాను. నేను వెళ్లిపోయినట్టయితే, ప్రేమించడం మరల నేర్చుకో."[3] కొన్ని సార్లు

మన ప్రేమను గూర్చి చెప్పుకోడమే మహా గొప్ప బహుమానమై ఉంటుంది!

ఇతరులను ప్రేమించడంలో దేవునిపట్ల మనకున్న ప్రేమ బయలుపరచబడింది. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించడం అనే భావన పాత నిబంధనలో ప్రవేశపెట్టబడింది. మరియు ప్రభువైన యేసు కూడా దానిని రెండవ గొప్ప ఆజ్ఞగా పేర్కొన్నాడు.[4] తమ బిడ్డలను ప్రేమించడం ద్వారా భర్త తన భార్య యెడల ప్రేమను ఎలా కనపరచుతాడో, అలాగే ఇతరులను ప్రేమించడం ద్వారా దేవునియెడల మనకున్న ప్రేమను కనుపరచుతాం. ఒకనికొకరం ప్రేమించుకొనడం ద్వారా "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" మనం దేవునికి తెలుపుతాం.

దేవుని గూర్చి యితరులతో మాట్లాడడంవలన మనం అతనిని ప్రేమిస్తున్నట్టు వ్యక్తపరచుతాం. దీనిని "ఒప్పుకోలని" అంటారు. ప్రభువైన యేసు యిలా అన్నాడు:

> మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదల ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును (మత్తయి 10:32, 33).

దేవుని పట్ల మనకున్న ప్రేమను గూర్చి యితరులకు చెప్పడం అనేది, "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" దేవునికి తెలిపే మరో మార్గమై ఉంది.

"నేను నిన్ను ప్రేమిస్తున్నానని" దేవునికి చెప్పడంలో కష్టతరమైన మార్గం ఏమంటే – మరియు ఆయనను ప్రేమించగోరితే తప్పించుకోలేని మార్గమేమంటే – కేవలం ఆయన కుమారునికి లోబడడం. ఇందును గూర్చి యోహాను యిలా అన్నాడు: "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" (1 యోహాను 5:3). కొన్ని సార్లు దీనినే జనులు వినడానికి యిష్టపడరు. అయితే మనం ఆయనకు యిష్టులుగా ఉండగోరితే మాత్రం లోబడక తప్పదు.

అనుదిన జీవితమందు విధేయులై నడుచుకోడం ఎంత కష్టమో ఈ క్రింది భార్య భర్తల కథలో విదితమైయింది. భర్త తీవ్రమైన వ్యాధికి లోనయ్యాడు. గనుక ఒకనాడు తన భర్త యొక్క పరిస్థితిని గూర్చి ఆమె డాక్టరుతో మాట్లాడ వెళ్లింది. ఆమెతో ఒంటరిగా మాట్లాడుతూ డాక్టరు ఈ సంగతులు చెప్పాడు: అనుదినము ఇంట్లో వండిన మూడు మంచి భోజనాలు లేకపోయినట్టయితే – "నీ భర్త చనిపోబోతున్నాడు. పైగా, అతని జీవితంలోని ఒత్తిడిని తగ్గించడానికి, నీవు అతనితో ఎప్పుడు సంతోషంగాను, దయగాను ఉండాలి. చివరిగా, క్రిములను ఎదుర్కొనే శక్తి అతనిలో తగ్గినందున, యిల్లు చాల నీటుగాను, శుభ్రంగాను ఉంచాలి." తన భర్త వద్దకు ఆమె తిరిగి వచ్చినప్పుడు, డాక్టరు తన విషయమై ఏమి చెప్పాడో అతడు ఆతురతగా ఉన్నాడు. "నీవు చావ బోతున్నావని ఆయన చెప్పాడని" ఆమె చెప్పింది! దేవుని ప్రేమిస్తున్నామంటే, ఆయనను ప్రేమిస్తున్నామని చెప్పేదానికంటె ఎక్కువ అవసరమైయుంది: దానిలో ఆయనకు లోబడడం ఉంది; తల్లిదండ్రులను, పిల్లలను, సహచరులను ప్రేమించడం కేవలం మాటలు చెప్పడంకంటె ఎక్కువ కావలసి ఉంది.

దేవునితో "నిన్ను ప్రేమిస్తున్నా"నని చెప్పడానికి ఇవి కొన్ని మార్గాలు. "నేను నిన్ను

ప్రేమిస్తున్నానని" దేవుడు మనతో చెప్పడం ఎలాగో తెలుసా?

## దేవుని ఈవి

మరియ ఆయనకు అత్తరు పూసిన తరువాత, భోజనాన్ని ముగించుకున్న ప్రభువు యెరూషలేముకు బయలుదేరాడు. ఆయన ఎక్కడికి వెళ్లుతున్నాడో ఆయన ఏమి చేస్తున్నాడో సంపూర్ణంగా ఆయనకు తెలుసు. అది ఆయన చివరి ప్రయాణం మరియు యూదా మత నాయకులు ఆయనను చంపబోతున్న సంగతి ఆయనకు తెలుసు. ఆయన మరణము ఆకస్మిక సంభవం కాదు. ముందుగా ఆయన యిలా చెప్పాడు,

> నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారముకలదు; నా తండ్రివలన ఈ ఆజ్ఞ పొందితిననెను (యోహాను 10:17, 18).

మనం ఎన్నడూ పొందలేనంత మహా గొప్ప ఈవి నిడుటకు యిష్టపూర్వకంగానే యేసు బేతనియను విడిచిపోయాడు! కొద్ది దినాల్లోనే, లోక పాపముకొరకు యేసు సిలువపై మరణించనున్నాడు. ప్రభువైన యేసుకు మరియ బహుమానం ఎలా ఆశ్చర్యకరమైనదిగా ఉన్నదో తన ప్రాణాన్ని ఆయన సిలువలో అర్పించడంతో పోల్చితే అది నిలువజాలదు!

## ముగింపు

ఆయన మరణం తరువాత, ఆయన మృత దేహం సమాధిలో ఉంచబడింది. మూడవ దినాన ఆయన లేచాడు. "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" (రోమా 4:25) అని పౌలు వ్రాసినప్పుడు ఈ సంఘటనలలోని విశేషాన్ని అతడు సంగ్రహించాడు. అనేక విధాలుగా – ప్రత్యేకించి ప్రభువు మరణము, సమాధి, పునరుత్థానములయందు – మనలో ప్రతి ఒక్కరితో – "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని దేవుడు అంటున్నాడు. ఈ విషయాన్ని యోహాను సువార్త గతంలో యిలా తెలిపింది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (3:16).

నీవు దేవుని ప్రేమిస్తున్నావా? అయినట్లయితే, యిప్పుడు నీవు ఆ ప్రేమను ఆయనకు ఎలా అందిస్తున్నావు? పాపమునుండి మరలి క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడంవలన నీవు దానిని వ్యక్తపరచవలసి ఉండవచ్చు (అపో. 2:38). నీవు ఒకప్పుడు కోరుకున్న విశ్వాసం వైపుకు మరలడంవలన నీవు దానిని వ్యక్తపరచవచ్చు. దేవునితో "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" చెప్పడంవలన నీవు దానిని వ్యక్తపరచవలసి ఉండవచ్చు. మరియ ఈ మార్గాన్ని మనకు చూపుతుంది. "నేను నిన్ను ప్రేమిస్తున్నానని" నీవు నేడు ప్రభువుకు చెప్పుదువా?

సూచనలు

[1]Matthew 26:6 and Mark 14:3 place this event in the home of Simon the leper. [2]Robertson McQuilken, "Repaying a Four-Year Debt," *Leadership* (Summer 1993): 43. [3]Jerry D. Twentier, *The Positive Power of Praising People* (Nashville: Thomas Nelson Publishers, 1994), n.p. [4]లేవీయ. 19:18; మత్తయి 22:39.